08ATP27_08ATP27.qxd 23-08-2025 PM 10:59 Page 1



## తుపాకీ గుండ్ల కి భయపడని పోరాటయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు

### తాహసిల్దార్ భాస్కర్ రెడ్డి



ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రెవెన్యూ కార్యాలయం సిబ్బంది

**తాడిమర్రి ఆగస్టు 23 (ప్రభాతవార్త)**

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన పోరాటం రాష్ట్ర ప్రజలు హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిందని సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధునిగా నిలిచారని మద్రాసులో జరిగిన సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ కి ఎదురెళ్లిన గొప్ప ధైర్యశాలి అని తహసిల్దార్ భాస్కర్ రెడ్డి కొనియాడారు. శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. 1940, 50 దశకాల్లో ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగిన గొప్ప మహనీయుడని అన్నారు. అలాంటి గొప్ప మహనీయుడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ దినేష్, కంప్యూటర్ అసిస్టెంట్ నరేంద్ర తో పాటు విఆర్ఓలు, వీఆర్ఏలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మఘట్ట లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**గుమ్మఘట్ట ఆగష్టు23 ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ రామకృష్ణ తహశీల్దార్ రజాక్ వలి పేర్కొన్నారు శనివారం మండలంలోని బస్టాండ్ వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ప్రజలతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా అధికారులు ఎంపిడిఓ రామకృష్ణ తహశీల్దార్ రజాక్ వలి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారందరూ ఇళ్ళ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి డ్రైనేజీ కాలువలు ను శుభ్రం చేసుకోవాలి మురికివాడల్లో పిచ్చి మొక్కలు పెంచుకోకుండా తొలగించాలని గ్రామంలో శుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛత ప్లాస్టిక్ నిషేధం ఇటువంటి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు ఈ విధంగా ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టామని ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ తహశీల్దార్ రజాక్ వలి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎరువులు దుకాణం ఆకస్మిక తనిఖీ



ఎరువులు షాపులోని తనిఖీ చేస్తున్న అధికారులు

**గుమ్మఘట్ట ఆగష్టు23 ప్రభాత వార్త**

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు తహశీల్దార్ రజాక్ వలి సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య అగ్రికల్చర్ ఆఫీసర్ నిర్మల్ మండలంలోని ఎరువులు దుకాణం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు యూరియా మందు నిల్వ ఉన్నదా లేదా పరిశీలించారు తనిఖీ లో మండలంలోని ఎక్కడా కూడా యూరియా మందు దుకాణాలులో లేదని ఏవో తెలిపారు మండలంలోని సుమారు 105 మెట్రిక్ టన్నుల ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టినా ఇంత వరకు యూరియా మండలానికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది మండల పరిధిలోని సుమారు 1780 హెక్టార్లలో మొక్కజొన్న పంట సాగులో ఉంది 180 హెక్టార్లలో వరి పంట సాగులో ఉంది ఇప్పటికే రైతులు యూరియా కోసం ఎదురు చూస్తున్నారు

## బాల్యంలో పెళ్లి...భవిష్యత్తుకు శాపం

**-బాలల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత**
**-గ్రామస్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీల ఏర్పాటు...సిడిపిఒ**
**-పాల్గొన్న ఎంపిడిఒ నరేంద్ర, తహశీల్దార్ మారుతి, సూపర్‌వైజర్ నాగరాణి**



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ

**గోరంట్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త**



సమావేశానికి హాజరైన వివిధ శాఖల సిబ్బంది

జిల్లాకలెక్టర్ టిఎస్ చేతన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ శాంతలక్ష్మి, గోరంట్ల ఎంపిడిఒ నరేంద్రకుమార్ అధ్యక్షతన తహశీల్దార్ మారుతిప్రసాద్, ఏపిఎం బాబ్జీ, ఎంఇఒగోపాల్‌లు బాల్య వివాహాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, గోరంట్లమండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీలు మరియు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు 20 సచివాలయాల కమిటీలకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006, బాలలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం 2012, ఏపిమోడల్‌రూల్స్ జీఓఎంఎస్ నెంబర్ 31, 39 గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ యొక్క బాధ్యతల గురించి బాల్య వివాహ చట్టం, లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సిడిపిఒ డాక్టర్ శాంతలక్ష్మి, బాల్య వివాహ నిర్మూలనలో కమిటీ బాధ్యతలను తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టడం అందరి యొక్క బాధ్యతన్నారు. బాల్యవివాహాల నిర్మూలన కమిటీలు, బాలల రక్షణ కమిటీలు బలోపేతానికి అందరూ బాధ్యత తీసుకోవాలని ఈ కమిటీలు గ్రామస్థాయిలో ప్రతినెలా నిర్దేశించిన సమయంలో సమావేశం జరిగినప్పుడే బాల్యవివాహాలు, బాలల చట్టాల అమలుకు అవకాశం వుంటుందన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 20 సచివాలయం, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు, మహిళా పోలీసులు, అంగన్‌వాడి కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ డాక్టర్ శాంతలక్ష్మి, సూపర్‌వైజర్ నాగరాణి, శంకరమ్మ, డిసిపిఒ మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి, సోషియల్ వర్కర్ వనజాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చర్యలు తీసుకోండి - జిల్లా ఎస్పీ వి.రత్న







నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి. రత్న , సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు , ప్రశంస పత్రాలు అందిస్తున్న జిల్లా ఎస్పీ వి.ర త్న

**పుట్టపర్తి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

వినాయక ఉత్సవాలలో ప్రతి సంవత్సరం లాగే పోలీస్ అధికారులు అందరూ గట్టిగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ డివిజన్ల వారీగా, పోక్సో మిస్సింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్ పెండింగ్ కేసులు పైన డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో వారి వారి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను సి సి టిఎన్ఎస్ ఆధారంగా జిల్లాఎస్పీ సమీక్షించారు. కేసుల నమోదు దర్యాప్తులలో తప్పనిసరిగా ఈఅప్లికేషన్‌ను ఉపయోగించి సాక్ష్యాధారాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నేర పరిశోధన మరియు న్యాయ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ రికార్డులు మరియు ఆన్‌లైన్ డేటా వంటివి సాక్ష్యాలుగా ఉంటూ నేరస్తులకు శిక్ష పడుటలో న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకం మరియు వేగవంతంగా ఉపయోగపడుతుందన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సింగల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాలన్నారు. గత ఏడాది ఈ ఉత్సవాలలో గొడవలు పడి కేసులు నమోదైన వారితో పాటు పాత నేరస్తులను ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా బైండోవర్ చేయాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారితో, పీస్ కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేసి వినాయక విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయాలన్నారు. ప్రధాన పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే పెద్ద పెద్ద విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకునే విధంగా కమిటీ వారికి సూచించాలన్నారు. ఆయా మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలన్నారు. మీ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల గురించిన పూర్తి సమాచారం స్టేషన్ అధికారి వద్ద ఉండాలని రాత్రి వేళల్లో పోలీస్ విగ్రహాల ప్రాంతాలలో పోలీస్ గస్తీలు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను క్షుణ్ణంగా సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి కేసుల గురించి సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ కేసుల చేదింపులో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు డీఎస్పీలు విజయకుమార్, శివ నారాయణస్వామి, నరసింగప్ప మహేష్ ,హేమంత్ కుమార్ , డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు ,ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి జిల్లాలోని సిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జయరాం



స్వామివారి దర్శనానికి వెళుతున్న ఎమ్మెల్యే

**గుంతకల్లు, ఆగస్టు 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి వారిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వాములు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సుగుణమ్మ, ఇఒ, ఇతర అధికారులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. వారి వెంట మండల అధ్యక్షుడు రామన్నచౌదరి, నాయకులు తలారి మస్తానప్ప, యుగంధర్‌చౌదరి తదితరులు వున్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..!



దొంగల ముఠాను అరెస్టు చూపుతున్న పోలీసులు

**ధర్మవరం రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. డిఎస్పి కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ ధర్మవరం పట్టణ పరిసర ప్రాంతాల్లో పగటి పూట రెక్కీ చెస్తూ పలు ఇళ్లలో తలుపులు బీటి దొంగతనాలకు పాల్పడుతూ, రాత్రి సమయాలలో మహిళల మెడలో ధరించిన బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కోవడం తాళం వేసిన ఇళ్ళను పగులగొట్టి ఘోర దొంగతనాలు చేస్తున్న కర్ణాటక రాష్ట్రం, పావగడ తాలుక, పన్నసముద్రం పంచాయతీ, అచ్చంపల్లి గ్రామానికి చెందిన పాల్తురి రామకృష్ణ బాలరామకృష్ణన్ తమిళనాడుకు జిల్లా వేలూరు కు చెందిన , భగవంతపు రామంజీనప్ప ను, ఒకటో పట్టణ సి ఐ నాగేంద్ర ప్రసాద్ మరియు రెండవ పట్టణ సి.ఐ. రెడ్డప్ప ల అద్వర్యం లో హెడ్ కానిస్టేబుల్ అప్పస్వామి, కానిస్టేబుళ్లు రాజప్ప, షాకీర్ లు పట్టణంలో ఎల్ 3 కాలువ దగ్గర శనివారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 9 లక్షల విలువ గల బంగారు మంగళసూత్రాలు, గొలుసులు, ఉంగరాలు, జంకీలు, చెవికమ్మలు (మొత్తం బరువు సుమారు 63 గ్రాములు) దొంగలించిన ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకున్నారు. ఇరువురు నిందితులుపాల్తురి రామకృష్ణ మరియు రామంజినప్ప ఇంతకు మునుపే దొంగతనం కేసులలో కోయంబత్తూరు, అనంతపురం జిల్లాలో శిక్ష అనుభవించారు జైల్లో ఉన్న సమయంలో రామంజీనప్ప, అనిల్ వంటి దొంగలతో పరిచయం పెంచుకుని విడుదల తర్వాత తిరిగి దొంగతనాలకు పాల్పడ్డారని రామంజీనప్ప కర్ణాటక రాష్ట్రంలో కూడా పలు ఇళ్లలో దొంగతనాలు చేసి ఆభరణాలను బెంగుళూరులో విక్రయించినట్లు డి.ఎస్.పి హేమంత్ కుమార్, తెలిపారు.

## నేడే ఓం శాంతి కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం

### రక్తదానం చేసి సాటి మనిషికి ప్రాణ రక్షణ చేయాలని పిలుపు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



ఓం శాంతి కేంద్ర నిర్వాహకురాలు బ్రహ్మకుమారి కమలాక్షి

బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పిలుపుమేరకు విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా రాజయోగిని దీధి ప్రకాశరాణి స్మృతి చిహ్నంగా దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచంలోని 130 దేశాలలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఓం శాంతి కేంద్ర నిర్వాహకురాలు కమలాక్షి తెలిపారు. ఇందులో భాగంగా రేపు 24వ తేదీ ఆదివారం స్థానిక ఓం శాంతి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా సాటి మనిషికి ప్రాణ రక్షణ చేసే అవకాశం కలుగుతుందని, రక్తదానాన్ని మించిన దానం మరేదీ లేదని పేర్కొన్నారు. కనుక ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల దాకా సాగే రక్తదాన శిబిరంలో రక్తదాతలు, ప్రధానంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతల సంఘం అధ్యక్షులు కంబాల తిమ్మారెడ్డి బృందం పాల్గొంటుందని తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం




స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ దృశ్యం



**బుక్కపట్నం ఆగస్టు 23 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బుక్కపట్నంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలతో నిర్వహించారు. సచివాలయం నుండి తేరు కూడలి వరకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రను నిర్మించి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వర్షాకాలంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి చరణ్, జూనియర్ అసిస్టెంట్ గౌస్, బిల్ కలెక్టర్ వెంకటేష్, అంగన్వాడి డివిజన్ ఇంచార్జ్ నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...** బుక్కపట్నంలో శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ఎన్ రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జగదీష్ పాల్గొన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రుతువు మారే క్రమంలో వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండడానికి తీసుకోవలసిన చర్యలను గురించి తెలియజేశారు. ప్రధాన ఉపాధ్యాయులు జగదీష్ మాట్లాడుతూ వర్షాకాల పరిశుభ్రత అనే అంశం మీద విద్యార్థులు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోగలగాలి అనే అంశం గురించి విపులంగా తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి ఓబిలేసు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. వర్షాకాల పరిశుభ్రత అనే అంశానికి సంబంధించి ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దస్తగిరి, గంగరాజు, ఆనంద్ , నాగేంద్ర విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయకచవితి నిర్వహించుకోవాలి -ఎస్ఐ



ఎస్ఐ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త**

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వినాయకచవితి పర్వదినాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ సురేష్‌బాబు సూచించారు. స్థానిక విరూపాక్షిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం గౌతమపురి నగర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు అధికారులు మాట్లాడుతూ వినాయకుని విగ్రహాల ఏర్పాటు కోసం మండపాల నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. అగ్నిప్రమాదం జరగకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిమజ్జనంను ఏ రీతిన చేసుకోవాలన్న అంశాన్ని కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ వివరించారు. నియమ నిబంధనలకు లోబడి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, ఏఈ మధుసూదన్‌రావు, ఆర్ఐ హనుమాన్‌ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కమిటీ నాయకులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో...పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే ప్రమాదం

**-గోరంట్లలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర...పట్టణంలో ర్యాలీ, మానవహారం -పాల్గొన్న డిపిఒ సమత...ప్రజల భాగస్వామ్యం కోసం పిలుపు -ర్యాలీలో ఎంపిడిఒ నరేంద్ర, తహశీల్దార్ మారుతి, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి**



ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

**గోరంట్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త**

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం సాధించాలంటే ప్రతి ఒక్కరూ అందులో భాగస్వామ్యం కావాలని అప్పుడే ఆ లక్ష్యం సాధించగలమని, స్వచ్ఛత మన చేతిలోనే వుందని శ్రీసత్యసాయి జిల్లా పంచాయతీ అధికారి సమత



బస్టాండ్‌లో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గోరంట్ల మండల కేంద్రంలో శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమాలతో పాటు పెద్దఎత్తున విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గోరంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల ఇన్‌చార్జ్ డిపిఒ సమత ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో మండల ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి గోపాల్, ఇఒఆర్‌డి దేవదానం, మేజర్ పంచాయితీ ఇఒ సుబ్రహ్మణ్యం, సంజయ్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, ఆగిసం నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ చాంద్‌బాషాల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమీప ప్రాంతంలోని మురుగునీటి నిలువలు గుర్తించి వాటిలో లార్వా అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిప్పరాసుపల్లి రాజా, నాగమణి, ప్రతాప్, భరత్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కన్వీనర్‌గా విద్యాధర్‌రాజు



విద్యాధర్‌రాజు (ఫైల్‌ఫోటో)

**గుత్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త**

ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ మండల కన్వీనర్‌గా స్థానిక విద్యాసంస్థల అధినేత విద్యాధర్‌రాజును నియమించారు. ఈ మేరకు కమీషన్ ప్రెసిడెంట్ హాజీ మహమ్మద్, చైర్మన్ షోయబ్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై తనవంతు కర్తవ్యంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి (కలెక్టరేట్) ఆగస్టు,23, ప్రభాతవార్త**



ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం అని, ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154 వ జయంతి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154 వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. న్యాయవాదిగా, వలసవాద వ్యతిరేక జాతీయవాది, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త అని అన్నారు. బ్రిటిష్ పాలనలో ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి గా కూడా ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ నుంచి విడిపోయాక ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి గా ఉన్నారన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడని అన్నారు. 1922వ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమ సమయంలో గుంటూరులో 30 వేల మంది కాంగ్రెస్ వాలంటీర్లతో ప్రదర్శనలు నిర్వహించారన్నారు. ప్రకాశం అధ్యక్షత వహిస్తున్న ప్రజలు మద్రాస్ హైకోర్టు వద్ద ఎక్కువ సంఖ్యలో గుమికూడటంతో పోలీసులు కాల్పులు జరిపారని, జనాలను చెల్లా చెదురు చేయటానికి జరిపిన పోలీసుల కాల్పులలో పార్థ సారథి అనే యువకుడు అక్కడికక్కడే మరణించడం, ఆ మృతదేహానికి ఎవరైనా దగ్గరికొస్తే కాలుస్తామని హెచ్చరించగా ప్రకాశం పంతులు కోపంతో తన రొమ్మును చూపించి ధైర్యముంటే కాల్చమని సవాలు చేసారని, ప్రకాశం చూపించిన ధైర్య సాహసాలకు ఆంధ్ర కేసరి (ఆంధ్ర సింహం) అని బిరుదు ఇచ్చారన్నారు. 1946 లో జరిగిన ఎన్నికలలో ప్రకాశం ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారన్నారు. కానీ ప్రకాశం పంతులు ప్రభుత్వం 11 నెలలు మాత్రమే అధికారంలో ఉన్నిందని, స్వాతంత్రం వచ్చిన తరవాత మరియు తెలుగు రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికలలో టంగుటూరి ప్రకాశం పంతులు మొదటి ముఖ్యమంత్రి గా ఎనుకోబడ్డారన్నారు. రాజకీయ నాయకులే కాకుండా ప్రజలు కూడా టంగుటూరి ప్రకాశంపంతులు ను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరుకొన్నారన్నారు. ప్రతి ఒక్కరూ టంగుటూరి ప్రకాశం పంతులను ఆదర్శంగా స్ఫూర్తిదాయంగా తీసుకొని ముందుకెళ్లాలని చెప్పారు. తొలుత ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రామసుబ్బయ్య, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు ఎఫెక్ట్ ఆర్టీసీ బస్టాండ్ కిటకిట..!

-మహిళలతో రద్దీగా కనిపిస్తున్న ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్



మహిళా ప్రయాణీకులతో కిటకిటలాడుతున్న ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్ నిత్యం మహిళా ప్రయాణీకులతో కిటకిటలాడుతూ కనిపిస్తోంది. వారాంతం కావడంతో శనివారం సాయంత్రం బస్టాండ్‌లో మహిళా ప్రయాణీకులు కిక్కిరిసి కనిపించారు. సూపర్-6 హామీల అమలులో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంను ప్రభుత్వం అమలులోకి తీసుకురాగా ప్రతిరోజూ ఉదయం మొదలు రాత్రి వరకు ఒకే రద్దీ కొనసాగుతోంది. వారంతంలో అయితే రద్దీ రెట్టింపు అవుతోంది. ఉరవకొండ ఆర్టీసీ డిపో నుండి 60 బస్సులు నడుస్తుండగా 44 బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలవుతుండగా మహిళా ప్రయాణీకుల రద్దీకు తగ్గట్టు బస్సుల సంఖ్యను మరింత పెంచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉచిత బస్సులు ప్రాంగణంలోకి రాగానే మహిళలు బస్సులో ఎక్కి సీట్లలో కూర్చోవడానికి ఒక్కసారిగా పోటీ పడుతుండటంతో తోపులాటలు చోటు చేసుకొంటున్నాయి. ఉచిత బస్సు సౌకర్యం అమలులోకి వచ్చినప్పటి నుండి మహిళల ప్రయాణాలు అధికంగా కొనసాగుతుండటం విశేషం.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

-పర్యాటకులతో కిటకిటలాడుతున్న పెన్నహోబిళ క్షేత్రం



లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ ఆమావాస్య శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు రద్దు కావు

- బోగస్ అంగవైకల్యం సర్టిఫికెట్లు ఇచ్చిన వారికే సమస్య

అగళి, ఆగస్టు 23 ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల సర్టిఫికెట్లను భోగస్‌వి సమర్పించి పెన్షన్లు పొందుతున్నవారి పెన్షన్లు రద్దు అవుతాయని, అర్హులైన దివ్యాంగుల సర్టిఫికెట్లు ఉన్నవారికి పెన్షన్లు రద్దు కావని ఎంపిపి రేణుకా కామరాజు అన్నారు. భోగస్ అంగవైకల్యం సర్టిఫికెట్ల ఇచ్చిన వారిపైన కూడా చర్యలు ఉంటాయి కానీ వైకల్యం ఉన్నవారిపై ఎటువంటి చర్యలు ఉండవని, మరోసారి వీటిపైన ఉన్నతాధికారులు పునఃపరిశీలించి పెన్షన్లు ఇవ్వడానికే ప్రభుత్వం మొగ్గు చూపుతుందన్నారు. పెన్షన్ల విషయంపై నోటీసులు ఇచ్చిన వారు ఎంపిడిఓ కార్యాలయంలో దివ్యాంగుల పెన్షన్‌కోసం తిరిగి సమర్పించాలని ఎంపిపి కోరారు.

## ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు



టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

అగళి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని తహశీల్దారుతో పాటు సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దారు కార్యాలయం వద్ద టంగుటూరి చిత్రపటానికి తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ కోసం ఎంతో పాటుపడ్డారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు గుర్రన్న, విఆర్ఓలు నరసింహమూర్తి, రాజకుమారి, వరలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

బత్తలపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ అధికారులు

మండల కేంద్రంలోని తహసిల్దారు కార్యాలయంలో శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు స్వర్ణలత మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు,



ఎంపీడీవో కార్యాలయం ముందు నివాళులర్పిస్తున్న అధికారులు

ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి, నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. 1940, 50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించాడన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా నిలిచి ఆంధ్రకేసరి పేరు పొందినారని కొనియాడారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యు అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి మండల పరిషత్ అధికారులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహా నాయుడు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ



కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బందితో పారిశుధ్యం పై ప్రమాణం చేపిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యం) ఆగస్టు 23 ప్రభాతవార్త:

సమాజంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు కొత్తచెరువు సిహెచ్ సి (కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం) ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్వత్థ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సిబ్బందితో కలిసి ఆసుపత్రి ప్రాంగణం మరియు పరిసరాలలో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత ప్రాముఖ్యతపై సిబ్బందికి అవగాహన కల్పించారు. స్వచ్ఛతను కాపాడటానికి ప్రతిజ్ఞ చేయించారు. సిబ్బందిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వామ్యం అయ్యేలా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశ్వత్థ కుమార్ మాట్లాడుతూ "పరిశుభ్రత ఆరోగ్యానికి ప్రథమ మెట్టు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు తగ్గుతాయి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతలో భాగస్వామ్యం కావాలి" అని తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, నర్సులు, హెల్త్ వర్కర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ..

ధర్మవరం రూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమం సాధికారక అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని గుట్ట కింద పల్లి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర కళాశాల బాలుర వసతి గృహ వార్డెన్ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షత గుట్ట కింద పల్లి వసతి గృహం నుండి ప్రధాని రహదారి మీదుగా కొత్తపేట ఉషోదయ స్కూల్ సర్కిల్ వరకు విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస పరిసర ప్రాంతాలను వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుకను నిలుపుదల చేయాలని స్థిరమైన ప్రత్యామ్యాలను ప్రోత్సహించడం వైపు ప్రభావంతమైన చర్యలతో కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పించండి..!

గ్రంథాలయ కార్యదర్శి రమా

ధర్మవరం రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త



రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయ కార్యదర్శి రమా

పట్టణంలోని గ్రంథాలయంలో పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, సభ్యత్వాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్లాలని గ్రంథాలయ కార్యదర్శి రమా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్లో గల ప్రధాన గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పలు రికార్డులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠకులకు కావలసిన పుస్తకాలను గుర్తించి, దాతల ద్వారా సహాయ సహకారాలను తీసుకోవాలని తెలిపారు. గ్రంథాలయములోని అందరూ సమయపాలన పాటించాలని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. గ్రంథాలయాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా, పాఠకులకు అందుబాటులో ఉంటూ గ్రంథాలయానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హారతి ఉత్సవాల వేడుకలు



హారతి ఉత్సవాలు దృశ్యం

అమరాపురం ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని అలదపల్లి గ్రామంలో శనివారం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామి హారతి ఉత్సవాల వేడుకలను గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున అర్చకులు అభిషేకం తైలాభిషేకం నవగ్రహ పూజా హోమాది కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలోపాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను నిర్వహించి ప్రధాన వీధుల గుండా ముఖ్యమైన దేవాలయాల వద్ద విశేష పూజలు అనంతరం శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం విచ్చేసి స్వామివారికి ప్రదక్షిణ నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తాడిమర్రి గ్రంథాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ

తాడిమర్రి ఆగస్టు 23 (ప్రభాతవార్త)



గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కార్యదర్శి పి.రమ

గ్రంథాలయాలతో భావి భారత పౌరుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవచ్చని అందులో లభించే అమూల్యమైన గ్రంథాలు, నవలలు, దినపత్రికలు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే విలువైన సమాచారంతో యువకులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ యువతకు దిశా నిర్దేశం చేశారు. శనివారం మండల కేంద్రంలో పర్యటించిన ఆమె తాడిమర్రి శాఖ గ్రంథాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహించారు. అందులోని రికార్డులను పరిశీలించి పాఠకులతో ముఖాముఖి చర్చలు చేపట్టారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె గ్రంథాలయ నిర్వహణకు అవసరమయ్యే పన్ను బకాయిలను వెంటనే వసూలు చేసి పాఠకులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేపట్టాలని గ్రంథాలయ అధికారి సీనా నాయక్ కు సూచించారు.

## ప్రతిదాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఎందుకు ఆపాదిస్తారు

- ఒక పత్రికలో వచ్చిన కథనాలపై రామగిరి టీడీపీ నాయకుల ఆగ్రహం
- మీరు చేసిన దౌర్జన్యాలు, అక్రమాల నుంచి కాపాడటమే తప్పా
- ఇప్పుడు అసలైన బాధితులకు న్యాయం జరుగుతోందన్న నేతలు

రామగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఐదేళ్ల పాటు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అండ చూసుకుని గ్రామాల్లో కొందరు చేసిన దౌర్జన్యాలు, అక్రమాల నుంచి కాపడటమే తప్పా అంటూ రామగిరి మండల టీడీపీ నాయకులు ప్రశ్నించారు. గత రెండు మూడు రోజులుగా ప్రముఖ దిన పత్రికలో వచ్చిన కథనాలపై రామగిరిలో మండల టీడీపీ కన్వీనర్ సుధాకర్, చిత్తరంజన్, ముత్యాలు, కట్టుబడి రామాంజనేయులు, హనుమంతు, లింగన్న తదితరులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎక్కడ ఏం జరిగినా అందులో వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆపాదించడం ఏంటని ప్రశ్నించారు. గ్రామాల్లో అన్నదమ్ములు గొడవపడ్డ దాయాదుల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నా చివరకు పొలం పంచాయతీలు ఉన్నా అవన్నీ సునీతమ్మకే ఆపాదిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరూరు పంచాయతీలో నాగేంద్ర, వెంకటేష్‌ల మధ్య చాలా ఏళ్ల క్రితం నుంచి ఇంటి వివాదం ఉందన్నారు. వారిద్దరు అన్నదమ్ములని, ఇంటి విషయంలో గొడవ పడి కోర్టుకు కూడా వెళ్లారన్నారు. అయితే ఇక్కడ ఇంటిపై దాడి జరిగితే పరిటాల సునీత చేయించారని చెప్పడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రామగిరి మండలం మాదాపురంలో వైసీపీ కార్యకర్తల పొలాలను దున్నేశారంటూ ఇష్టమొచ్చినట్టు ఆరోపించారన్నారు. అసలు ఇందులో పొలం వివాదం ఉందని కొందరు వ్యక్తులు గతంలో అధికారం ఉందని పక్కపొలాల్లో వచ్చి దౌర్జన్యం చేసి ఆక్రమించారన్నారు. ఇప్పుడు అధికారుల చొరవతో చేసిన తప్పులను సరిదిద్దుతుంటే వైసీపీ నాయకులకు గిట్టడం లేదన్నారు. వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నట్టుగా ఏ ఒక్క విషయంలోనైనా నిజం ఉందంటే మేము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఐదేళ్లలో చాలా గ్రామాల్లో ప్రశాంత వాతావరణమే లేదన్నారు. ఏడాది కాలంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా దౌర్జన్యాలు లేవని.. ఎవరైనా భూములు కొనచ్చు, అమ్ముకోవచ్చన్నారు. గతంలో తోపు సోదరులకు కప్పం కట్టే పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. ఇప్పటికైనా ఆ పత్రిక కాస్తైనా విలువలతో వ్యవహరించాలని టీడీపీ నాయకులు సూచించారు.

## గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ

చెన్నేకొత్తపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త



గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కార్యదర్శి రమ

మండల పరిధిలోని మేడాపురం, గ్రామీణ గ్రంథాలయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ శనివారం ఆకస్మికంగా అతనికి చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికిలో ఉన్నా, పలు రికార్డ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ చెస్ వివరాలు మెంబర్షిప్, రోజు ఎంతమంది గ్రంథాలయానికి వస్తున్నారని వివరాలు గ్రంథాలయాధికారి చెన్నకేశవులును అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులు, అలాగే పాఠకులు ఎక్కువ మంది గ్రంథాలయానికి వచ్చే విధంగా కృషి చేయాలని గ్రంథాలయ అధికారికి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయములో మెంబర్షిప్ చేయించుకుని గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని గ్రంథాలయములోని పుస్తకాలు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి అని ఆదేశించారు.

## మేడాపురంలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివాస్



స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివాస్ నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో ప్రతి నెల మూడవ శనివారంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి పులిచెర్ల మురళీమోహన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా, సిబ్బందితో కలిసి ర్యాలీగా గ్రామ సచివాలయం నుండి బయలుదేరి, వీధుల గుండా నినాదాలు చేసుకుంటూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ వెళ్లారు. ర్యాలీ అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలచే హ్యాండ్ వాషింగ్ అవగాహన కార్యక్రమం చేయించారు. తదుపరి గ్రామ చావడి వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కావున, ప్రజలు, తమ, నివాస గృహాలు చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు వ్యర్థ టెంకాయ చిప్పలలో, అలాగే టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇళ్ల పరిసరాల చుట్టూ మురికి నీరు నిలపకుండా జాగ్రత్త పడాలన్నారు. రాత్రిపూట ఇళ్లల్లో దోమతెర, వాడాలని అదేవిధంగా వేపాకు పొగ పెట్టుకోవాలన్నారు ర్యాలీ అనంతరం వారితో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్య, పంచాయతీ కార్యదర్శి మురళి మోహన్ మేడాపురం గ్రామీణ గ్రంథాలయ అధికారి చెన్నకేశవులు హెల్త్ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైన వి.మౌనిక

- జోనల్ స్థాయిలో 6వ ర్యాంకు సాధించిన ఆమిద్యాల విద్యార్థిని

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త



వి.మౌనిక

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన వి.మౌనిక మెగా డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైంది. 84 మార్కులతో ఆమె జోనల్ స్థాయిలో 6వ ర్యాంకు సాధించింది. గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ దంపతులైన ఎర్రిస్వామి, లింగమ్మల కుమార్తె అయిన మౌనిక 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆమిదాల గ్రామంలోనే చదువుకుంది. తనకు ఆసక్తిగల ఖోఖో ఆటను చిన్నప్పటి నుంచి ఆడుతూ అందులో ప్రతిభ కనబరుస్తూ వ్యాయామ ఉపాధ్యాయురాలు కావాలనే లక్ష్యంతో శ్రమించి మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధించి అందరి మన్ననలు పొందుతోంది. మౌనిక వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఎంపికవ్వడంపట్ల ఆమె తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుక్కలకు శస్త్ర చికిత్స చేస్తున్న వెటర్నరీ వైద్యులు

- వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కార స్టెరిలైజేషన్ సెంటర్ ప్రారంభం
- కుక్కల నియంత్రణతో చిన్నారుల భద్రతకు, ప్రజా ఆరోగ్యానికి ఉపశమనం మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త



కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ శనివారం ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రం ను ప్రారంభించారు. పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడడానికి ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కేంద్రంలోని శస్త్రచికిత్స గదులు, వ్యాక్సినేషన్ సదుపాయాలు, అవసరమైనపరికరాలను పరిశీలించారు. వెటర్నరీ వైద్యులు మరియు సిబ్బంది నుండి కుక్కల శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్ పద్ధతులపై పూర్తి వివరాలు తెలుసుకుని, వారికృషిని అభినందించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో వీధికుక్కలసమస్య తీవ్రంగా పెరిగిపోతోంది. ప్రజల నుండి నాకు వచ్చిన వివరాల ప్రకారం దాదాపు 2,950కి పైగా వీధి కుక్కలు పట్టణంలో సంచరిస్తున్నాయి. చిన్నారులపై దాడులు, కరవడం, రాత్రిపూట నివాస ప్రాంతాల్లో ఇబ్బందులు, రకరకాల ఆరోగ్య సమస్యలు తరచుగా మన దృష్టికి వస్తున్నాయి. గతంలో వీధి కుక్కల నియంత్రణ కోసం స్టెరిలైజేషన్ కార్యక్రమం చేపట్టే ప్రయత్నాలు చేసినా అవి మధ్యలో ఆగిపోయాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి, పట్టణ ప్రజల భద్రత కోసం సమగ్ర చర్యలు ప్రారంభించింది. ఈసెంటర్‌ద్వారా శస్త్రచికిత్సలు, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయి. రాబోయే నెలల్లో వీధి కుక్కల సంఖ్యను గణనీయంగా తగ్గించడం సాధ్యమవుతుంది, అని మంత్రితెలిపారు. అలాగే పట్టణ ప్రజలకు ఆయన అవగాహన కల్పిస్తూ, వీధి కుక్కల నియంత్రణలో ప్రభుత్వం చేసే ప్రయత్నాలు ఫలప్రదంగా ఉండాలంటే స్థానిక ప్రజల సహకారం అత్యంత అవసరం. పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైంది. పౌరులు కూడా కలిసికట్టుగా పనిచేస్తే, ధర్మవరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చడం సాధ్యమవుతుంది అని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఈ.ఈ. సాయి కృష్ణ, డి.డి. వీరేష్, ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయభాస్కర్, వెటర్నరీ వైద్యులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రకాష్, సచివాలయం సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమరి మండల అధ్యక్షులు రామ్మోహన, బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, టిడిపి నాయకులు సందా రాఘవ, వీరనారప్ప, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను పారదలుదాం స్వర్ణాంధ్రను సాధించుకుందాం

బత్తలపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త



స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామాలలో పర్యావరణానికి ముప్పుగా ఏర్పడిన ప్లాస్టిక్కు పారదోలి స్వర్ణాంధ్రవైపు అడుగులు వేద్దామని ఎంపీడీవో నరసింహానాయుడు పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛందలో భాగంగా బత్తలపల్లి మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడం మానుకోవాలన్నారు. చెత్త రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే గ్రామంలో ఆరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడతాదన్నారు. అంతకుముందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యం.నరసింహ నాయుడు, వైద్యాధికారి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కార్యక్రమాలకు చేయూతనిచ్చే రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు

అమరాపురం ఆగస్టు 23 ప్రభాతవార్త



వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు దృశ్యం

మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండి కష్టకాలంలో ఉన్న సమయంలో వివిధ పార్టీ కార్యక్రమాలకు మరియు 11 పంచాయతీలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమాలకు కావలసిన వివిధ సామాగ్రి లను అందించడానికి రాష్ట్ర వైకాపా బీసీ విభాగ ఉపాధ్యక్షుడు పలుకూరు కాంతరాజు ముందుకు వచ్చినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. పార్టీ కృష్ణ పరిస్థితిలో ఎ ఒక్కరు ముందుకు రాని పక్షంలో పార్టీ ప్రతి కార్యక్రమాలను ముందుండి నడిపించడమే కాకుండా 24నఆదివారం అమరాపురం మండలంలో జరిగే రచ్చబండ కార్యక్రమానికి మొత్తం 11 పంచాయతీలకు కార్యక్రమానికి అవసరమైన వాటర్ బాటిల్, బిస్కెట్స్, మిక్సర్, నోట్ బుక్స్, పెన్ మరియు పెన్సిల్, ప్లేట్స్, రైటింగ్ ప్యాడ్ల లను తన స్వంత ఖర్చులతో సమకూర్చిన వై.యస్.కాంగ్రెస్ పార్టీ బి.సి.విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలుకూరు కాంత్ రాజుకి మండలంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడే వాడే నిజమైన నాయకుడుని. మీరు మాలాంటి యువకులకు ఆదర్శమని వైకాపా యువ నాయకులు పేర్కొంటున్నారు. పార్టీని బలోపేతం చేసి రాబోవు రోజుల్లో యువతను పార్టీ వైపు వచ్చే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా కృషి చేయాలని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువకుడికి సన్మానం

కంబదూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త



జితేంద్రను సన్మానిస్తున్న ఎరుకుల సంఘం నాయకులు

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎరుకుల ఈరన్న , సరస్వతి దంపతులకు చెందిన జితేంద్ర అనే యువకుడు ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కంబదూరు మండల ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించిన యువకుడికి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారెప్ప, ఎర్రబండ వెంకటేశులు పాల్గొన్నారు.

# 29న మూడవ విడత ఆన్‌లైన్ కౌన్సిలింగ్

**- ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి.జె.బి.రవీంద్రకుమార్**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఉరవకొండలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో (ఐటీఐ) 2025 విద్యా సంవత్సరానికిగాను మొదటి, రెండవ విడతలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికై ఈనెల 29వ తేదీన మూడవ విడత ఆన్‌లైన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.జె.బి.రవీంద్రకుమార్ శనివారం తెలిపారు. అభ్యర్థులు 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐటిఐ.ఎపి.జిఒవి.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతిఒక్క విద్యార్థి 27వ తేదీలోపు ఐటీఐ కళాశాలలో తమ సర్టిఫికేట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. 29న స్థానిక గాంధీ బజార్‌లోగల ఐటీఐ భవనంలో ఉదయం 10.30 గంటల నుండి ఆన్‌లైన్ ద్వారా కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. వెరిఫికేషన్ పూర్తి అయిన అభ్యర్థులు మాత్రమే తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. ఉరవకొండ ఐటీఐలో డ్రాఫ్ట్‌మెన్ సివిల్ 6 సీట్లు, మెకానిక్ డీజిల్ 6 సీట్లు, ఏ.సి.టెక్నిషియన్ 4 సీట్లు, డ్రెస్ మేకింగ్ 2 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇతర వివరాలకు మోబైల్ నంబర్లు 99851 46746, 99493 61066కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ డి.జె.బి.రవీంద్రకుమార్ సూచించారు.

# గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**- వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ ఉరవకొండ పట్టణ కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త


కోలేగుండ్ల శేఖర్

గిరిజనులపై తెలుగుపార్టీ నాయకుల దాడులను అరికట్టాలని ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గంలో దళిత, గిరిజనులపై ఇటీవలి కాలంలో దాడులు అధికమయ్యాయని వారికి రక్షణ కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ ఉరవకొండ పట్టణ కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్ కోరారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, గిరిజనులపై వరుస దాడులు జరుగుతున్నాయన్నారు. తాజాగా ఉరవకొండ మండలం లత్తవరం తండాలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ప్రసాద్ నాయక్‌పై టీడీపీ నాయకులు దాడి చేశారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీడీపీ నాయకుడు ట్రాక్టర్‌తో ఢీకొట్టి అనంతరం దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు. గిరిజనులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులను అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కోలేగుండ్ల శేఖర్ స్పష్టం చేశారు.

# మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' ర్యాలీ

**- మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



కవితా సర్కిల్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌బాబు, సర్పంచ్ మీనుగ లలిత తదితరులు

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' అవగాహన ర్యాలీ జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి సర్పంచ్ మీనుగ లలిత ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌బాబు, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం.జయప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కవితా సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ పర్యావరణానికి ప్రమాదకరమని ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని ప్రజలే స్వచ్ఛందంగా నిషేదించాలన్నారు. వర్షాలు పడినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలన్నారు. ఇంటివద్దకు వచ్చే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ హుసేన్, పంచాయతీ మే స్త్రీలు లేపాక్షి, మహేష్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**- ఫెర్టిలైజర్స్ దుకాణాల ఆకస్మిక తనిఖీలో తహశీల్దార్, ఏవో**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త


యూరియా నిల్వలను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఏవో బి.రామకృష్ణుడు

యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా చర్యలు తప్పవని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఏవో బి.రామకృష్ణుడు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం వారు పట్టణంలోని పాత బస్టాండు ప్రాంతంలోగల భార్గవి, భారత్ ఫెర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లోని యూరియా, ఇతరత్రా ఎరువులు, పురుగుల మందుల నిల్వలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ యూరియాను ఎంఆర్‌పీ ధర 267 రూపాయలకే ఒక్కో రైతుకు 2 బస్తాలను మాత్రమే తప్పనిసరిగా పట్టాదారు పాసుపుస్తకాలను చూసి విక్రయించాలన్నారు. దుకాణాల్లో రికార్డులను అప్‌డేట్‌గా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

గుత్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పెన్షనర్ల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సైమన్ కమీషన్ తుపాకికి ఎదురొడ్డి నిలిచిన గొప్ప సాహసవంతుడన్నారు. అందుకే ఆయనకు ఆంధ్రకేసరి అనే బిరుదు ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కుల్లాయిబాబు, రామ్మోహన్, నాయకులు ఫక్రుద్దీన్, వెంకటేష్, హసన్ అహ్మద్, చెన్నారెడ్డి, శామ్యూల్, నారాయణరెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో విశేష పూజలు

**- శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో భక్తుల రద్దీ**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త


పంచముఖ ఆంజినేయస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం, స్వామివారి ఉత్సవమూర్తికు వడల హారం వేసిన దృశ్యం

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ మాసం చివరి శనివారం అవాహాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సాయికృష్ణ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తికి వడల హారంతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి దర్శించుకొని అర్చనలు, పూజలు చేయించగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# పైపులు పగిలిపోయి వృథా అవుతున్న తాగునీరు..!

**- గోపాలకృష్ణుని ఆలయ సమీపంలో 2 నెలలుగా దుస్థితి**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త


పైపులు పగిలిపోయి నీరు వృథా అవుతున్న దృశ్యం

పట్టణంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన గోపాలకృష్ణుని ఆలయానికి వెళ్లే దారిలో పైపులు పగిలిపోయి తాగునీరు వృథా అవుతోంది. దాదాపు 2 నెలల కాలంగా ఇక్కడ ఈ దుస్థితి నెలకొన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. ఉరవకొండలో తాగునీటి కష్టాలు తీరిపోయి ఇప్పుడిప్పుడే తాగునీటి సరఫరా మెరుగుపడిన విషయం తెలిసిందే. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని పగిలిపోయిన పైప్‌లైన్లకు మరమ్మతులు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

**- కళాశాల పరిసరాలను శుభ్రం చేసుకున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త


కళాశాల పరిసరాలను శుభ్రంచేసే కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ అధ్యాపకులు

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ 'ఋతుపవనాలు-పారిశుద్ధ్యం' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఋతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తాయని వర్షాలవల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. మురుగునీటి కాలువలను ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, అధ్యాపకులు సిరాజ్ అలీఖాన్, కృష్ణవేణి, సుజాత, రాజేష్, నారాయణస్వామి, సుధాకర్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఉరవకొండ పట్టణంలో మొదలైన ఫాగింగ్

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలన్న కార్యదర్శి**

ఉరవకొండ, ఆగస్టు 23 ప్రభాతవార్త


పట్టణ శివారు డ్రైవర్స్, లక్ష్మినరసింహ కాలనీల్లో ఫాగింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

దోమల నివారణకు ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో ఫాగింగ్ చర్యలు వేగవంతం చేశారు. పట్టణ శివారు డ్రైవర్స్, లక్ష్మినరసింహ కాలనీల్లో శనివారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులు ఫాగింగ్ చేశారు. నీటి నిలువ ప్రాంతాలు, చెట్లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో విస్తారంగా వర్షాలు పడటంతో దోమలు అధికమయ్యాయని దీంతో ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాల భారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఫాగింగ్ చర్యలు చేపట్టామన్నారు. అన్ని వార్డులు, కాలనీల్లోనూ ఫాగింగ్ చేయిస్తామన్నారు.

# అనధికార లేఔట్లను రెగ్యులరైజేషన్ చేసుకోండి

**పంచాయతీ కార్యదర్శి ప్రకాష్**

గుడిబండ ఆగష్టు 23 ప్రభాతవార్త


పంచాయతీ కార్యదర్శి ప్రకాష్

మండల కేంద్రంలో అనుమతులు లేని లేఔట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గాని ఇతర గ్రామాలలో కానీ అనుమతులు లేకుండా వేసిన లేఔట్లకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ఈ పథకం అక్టోబర్ 25వ తేదీ వరకు వర్తిస్తుందని కావున ఈ పథకాన్ని లేఔట్లు వేసినవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతులు ఆందోళన చెందవద్దు ఎంపీటీసీ

డి.హిరెహాళ్ ఆగస్టు 23 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఎంపీటీసీ మొండి మల్లికార్జున

రసాయనక ఎరువుల కోసం రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అవసరమైనంత అందుబాటులో ఉందని చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామంలోని తన స్వగృహంలో మాట్లాడుతూ రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదని ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతు సేవ కేంద్రాల్లో సంప్రదించాలని ఆయన సూచించారు. రైతు సేవా కేంద్రాల్లో అన్నదాతలు వివిధ పంటలకు ఉపయోగించే పలు రకాల ఎరువులు నిల్వ ఉంచడం జరిగిందని సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని, ఆయా గ్రామాల పరిధిలోని పరపతి సహకార సంఘాల కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి అవసరమైన ఎరువులను కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి ఏ రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లాలనేది రైతులు తెలుసుకుంటే సులువుగా అవసరమైన ఎరువులను తెచ్చుకోవచ్చని ఆయన చెప్పారు. అన్నదాతలకు ఎరువుల కొరత సంభవించకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎరువులు కొనుగోలు లో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 8500292992 కు చరవాణి ద్వారా రైతులు ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.

# క్యాన్సర్ నివారణపై వైద్యాధికారులకు శిక్షణా కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్ ,ఆగస్టు 23, ప్రభాతవార్త


వైద్యాధికారులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం వైద్యాధికారులకు క్యాన్సర్ వ్యాధిపై జిల్లా అసంక్రమిత వ్యాధుల నిర్వహణ అధికారి డాక్టర్ నారాయణస్వామి పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పై పూర్తి అవగాహన వచ్చేలా నోరు, రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లచే అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం క్షేత్ర స్థాయి సర్వేలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటికి వెళ్ళి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానితులను ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆంకాలజీ ఓపినంబర్ 222 విభాగానికి రిఫరల్ సర్వీస్ ద్వారా పంపి తదుపరి అవసరమైన పరీక్షలు చేపడతామని తెలిపారు.నేటి సమాజంలో, క్యాన్సర్ వ్యాప్తి ఆందోళనకర రీతిలో ఉందని ప్రాథమికంగా వెల్లడైందన్నారు . క్యాన్సర్ బారిన పడిన వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి మెరుగైన చికిత్స అందించేందుకు ఎన్ సి డి 4.0 సర్వే ద్వారా వైద్యులు మరియు సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు డీఎం హెచ్ డాక్టర్ ఈ.బీ. దేవి, కళ్యాణదుర్గం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డివిజన్ లోని 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు కళ్యాణదుర్గం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో పాస్టర్ల సదస్సు

రాయదుర్గం ఆగస్టు 23ప్రభాతవార్త

శనివారం పట్టణం లో కణేకల్ రోడ్డు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జాషువా పాస్టర్ అంత్యకాలపు ప్రార్థన మందిరంలో రాయదుర్గం తాలూకా అసోసియేషన్ సేవకుల ఆత్మీయ సదస్సు నిర్వాహంచారు ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ దేవుని ప్రేమ పాప మానవాళిని రక్షించుదానికి ఈ లోకమునకు వచ్చాడని దేవుడిచ్చిన జ్ఞానముతో నిరంతరము మానవులకు సేవ చేయాలని పేర్కొన్నారు సిఎండిఏ అరిస్ జ్ఞాపకార్థముగా దేవునిపై నమ్మకంతో వచ్చిన సేవకులకు దుప్పట్లు పంపిణీ చేశారు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దైవజనులు రెడ్డి నెహెమ్యా నాగరాజు కమిటి సహకారముతో అనేక సేవ కార్యక్రమంలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమములో రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, వరప్రసాద్, బసవరాజు, విజయకుమార్, గౌరవ ఉపాధ్యక్షులు యేసన్న అధ్యక్షులు బీ. సురేష్,ఉపాధ్యక్షులు, క్రైచనపల్లి మోషే, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, గౌరవ సలహాదారులు కొంతానపల్లి పౌలు నాగరాజు పి.సతీష్ దానియేలు, జాయింట్ సెక్రటరీ జాన్ సన్, ట్రెజరర్ జాన్ పాల్, మీడియా కోఆర్డినేటర్ ఇసాక్ రాయదుర్గం మండల అధ్యక్షులు, విక్రమ్, గుమ్మగట్ట మండలం గౌరవ ఉపాధ్యక్షులు టిఎస్ మోషే అధ్యక్షులు,సవరప్ప,ఉపాధ్యక్షులు మనోహర్, సెక్రెటరీ జయరాములు జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ బీటీపీ జాయింట్ ట్రెజరరీ లక్ష్మన్న హీరేహాల్ మండల కన్వీనర్ ప్రసాద్, రాయదుర్గం టౌన్ కన్వీనర్ రమేష్, కణేకల్ మండల కన్వీనర్ కృపవరం, సేవకులు కుమార్ జాన్ వెస్లీ బొమ్మనహాల్ మండలం పాల్ జేమ్స్ శీరిగే దొడ్డి డేవిడ్, ఐదు మండలాలు పాల్గొన్నారు

# స్థిరమైన వ్యవసాయం దేశానికి అవసరం

**-బెస్ట్ యూనివర్సిటీలో రెండవ రోజు నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలు**

గోరంట్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యఅతిథి

గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో జరుగుతున్న నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమాలు శనివారం రెండవ రోజు సైతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో పద్మశ్రీ సి.వి.రాజు సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో "పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు కూరగాయల రంగులతో" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. బొమ్మల తయారీ ద్వారా యువత ఉపాధి పొందుతారన్నారు. పర్యావరణ స్థిరత్వం యొక్క ప్రాధాన్యత, పర్యావరణ అనుకూల రంగులతో తయారు చేసిన ప్రత్యేకమైన ఆవు పేడతో తయారు చేసిన గణేశ విగ్రహాన్ని ప్రదర్శించారు. ప్రముఖ శాస్త్రవేత్తలు సాంకేతిక సెషన్లలో విలువైన అంతర్దృష్టులను అందించారు. ఐ కార్ -డైరెక్టరేట్ ఆఫ్ కాష్యూ రీసెర్చ్ నుండి డాక్టర్ మంగేష్, డాక్టర్ వీణ "జీడిపప్పు అభివృద్ధిని వేగవంతం చేసే మార్గాలు - స్థిరమైన ఆహార వ్యవస్థలను పెంచడం, స్థిరమైన ఆహార వ్యవస్థలు, ఒక ఆరోగ్యం మరియు డిజిటల్ ఆవిష్కరణలు" అనే అంశంపై వివరించారు. భారతదేశ రైతులను శక్తివంతం చేయడానికి జీడిపప్పు ఆపిల్ వినియోగం కోసం ప్రస్తుత మరియు భవిష్యత్తు వ్యూహాల ప్రాముఖ్యత గురించి తెలియచేశారు. డాక్టర్ వంకడోత్ ఉమాకాంత్ నాయక్ "పర్యావరణ అనుకూల పురుగుమందుల నిర్మాణఆధారిత ఆవిష్కరణ - స్థిరమైన వ్యవసాయం కోసం ఒక గణన వ్యూహం" అనే అంశంపై ఆలోచింపజేసే ఉపన్యాసం ఇచ్చారు. తెలంగాణలోని వరంగల్‌లోని ఎస్అర్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ జి.భార్గవి తదుపరి తరం వ్యవసాయం - సుస్థిర భవిష్యత్తు కోసం ఖచ్చితత్వం, డిజిటల్ మరియు నానో టెక్నాలజీలు" అనే అంశంపై తన రచనలను ప్రదర్శించారు. షేర్-ఎ-కాశ్మీర్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆఫ్ కాశ్మీర్, నాగాలాండ్ యూనివర్సిటీ, ఐ కార్ కాంప్లెక్స్ (మిజోరాం, మేఘాలయ, మరియు అరుణాచల్‌ప్రదేశ్), యూఏఎస్, బెంగళూరు, శివమొగ్గ నుండి ప్రముఖ వక్తలు వ్యవసాయం మరియు అనువర్తిత శాస్త్రాల యొక్క విభిన్న అంశాలను కవర్ చేస్తూ తమ పరిశోధనలను ఆన్‌లైన్‌లో వివరించారు. ముఖ్యఅతిథి పద్మశ్రీ సి.వి. రాజు అధ్యక్షత వహించిన వీడ్కోలు సెషన్‌తో శనివారం నాటి కార్యక్రమాలు ముగించారు. అత్యుత్తమ మౌఖిక, పోస్టర్ ప్రజంటేషన్‌లో పాల్గొన్నవారికి అవార్డు సర్టిఫికెట్లను అందచేశారు. కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ రాంగోపాల్ మోపూరి అధికారిక ధన్యవాదాలతో కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు కంప్యూటర్ వితరణ...

ధర్మవరం రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు, పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, కరెస్పాండెంట్ బీరే వంశీకృష్ణ, వారి కుటుంబ సభ్యులు కలసి కళాశాలకు కంప్యూటర్లు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల తరఫున ఈ కంప్యూటర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాల ఉత్తీర్ణత శాతంలో ఎంతో అభివృద్ధి చెందిందని, ఎంతోమంది విద్యార్థినీలకు చక్కటి విద్యను బోధించిన ఈ కళాశాల మంచి గుర్తింపు పొందిందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్‌వనిత, కళాశాల కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు దాతకు కృతజ్ఞతలను తెలియజేశారు.

# బిజెపి ఉపాధ్యక్షుడు కాపుకు సన్మానం

డి.హిరెహాళ్ ఆగస్టు 23 ప్రభాతవార్త


రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుని సన్మానిస్తున్న మండల నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన ఉపాధ్యక్షుడుగా నియమితులైన రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దంపతులను మండల నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. శనివారం డి.హిరెహాళ్ మండలంకు చెందిన కాపు ప్రధాన అనుచరుడు ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గొల్ల సురేష్ యాదవ్, అనుచరులు రాళ్ల తిమ్మారెడ్డి, విజయగౌడు, ధర్మేంద్రగౌడ్, హోసగుడ్డం మంజునాథ, ఖాసింపీరా, వెంకటేష్ రెడ్డి తదితరులు సన్మాన కార్యక్రమం లో పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం బళ్ళారి పట్టణం సమీపంలో ప్రసిద్ధి చెందిన అల్లిపురం మహదేవప్ప తాత మఠం నందు కాపు తో పాటు ఆయన సతీమణి జిల్లా రెడ్క్రాస్ సొసైటీ అధ్యక్షులు కాపు భారతి, తనయుడు కాపు ప్రవీణ్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాపు అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ముందుగా కాపు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం అనంతరం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కాపు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో కాపు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు హోదాలో ఆయన సతీమణి, కుమారుడు, అనుచరులతో కలిసి మండల పరిధిలోని ఓబులాపురం సమీపంలోని మహాలక్ష్మి దేవి ఆలయంలో, మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వర రెడ్డి, బోర్వేల్ నాగిరెడ్డి, కల్యం సురేష్, కల్యం నాగరాజు, యోగేష్ రెడ్డి, పంపపాతి, కుమారి, నిషార్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

బెలుగుప్ప, ఆగస్టు 23 ప్రభాతవార్త


ఎరువుల దుఖానంలో తనిఖీలు చేస్తున్న తహాశీల్దారు, ఏఓ, ఏఎస్ఐలు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం బెలుగుప్ప మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తహసిల్దారు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, ఏఎస్ఐ రాందాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల సరఫరా చేసిన వివరములు రైతుకు పంపిణీ చేసిన వివరములు, ప్రస్తుతం గోదాములలో ఉన్న నిల్వలను తనిఖీ చేశారు. యూరియా దుకాణాలలో అందుబాటులో ఉందా లేదా అని తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులను రైతులకు విక్రయించాలని లేని పక్షంలో దుకాణంపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# శనీశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం విశేష పూజలు

అమరాపురం ఆగస్టు 23ప్రభాతవార్త


ప్రత్యేక అలంకరణ దృశ్యం

మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో శనివారం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామి హారతి ఉత్సవాల వేడుకలను గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారు జామున అర్చకులు అభిషేకం తైలాభిషేకం నవగ్రహ పూజా హోమాది కార్యక్రమాలను నిర్వహించారు.. దేవాలయంలో రంగు రంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను నిర్వహించి ప్రధాన వీధుల గుండా ముఖ్యమైన దేవాలయాల వద్ద విశేష పూజలు అనంతరం శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం విచ్చేసి స్వామివారికి ప్రదక్షిణ నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి వెండి కిరీటాన్ని దాదాపు లక్ష రూపాయలు వెచ్చించి దాతలు పద్మావతి, టి. శేఖరప్ప, ఈడిగ శేఖరప్ప, మద్దేవు హనుమంతరాయ, గంగమ్మ, సుశీలమ్మలు స్వామి వారికి బహుకరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని బసవనపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీరాములు, మణియమ్మ దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామి సేవా కమిటీ సభ్యులు మరియు లోకల్ బాయ్స్ యువకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# నేడు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పక హాజరు కావాలి

రామగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండలంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఆర్గనైజర్లకు ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సిఐ సుధాకర్ యాదవ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వినాయక విగ్రహ ఏర్పాటు చేసుకునే ప్రతి ఒక్కరు వారి కమిటీ సభ్యులతో కలిసి సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు.

# పారదర్శకంగా పంట నమోదు చేపట్టండి తహశీల్దారు శ్రీధర్

గుడిబండ ఆగష్టు 23 ప్రభాతవార్త


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారు శ్రీధర్ మండల వ్యవసాయ అధికారి వీరనరేష్‌తో కలిసి విఆర్ఓలు, విఆర్ఏలు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు చెందిన పంట నమోదు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని అలాగే పంట నమోదు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు, అవకతవకలకు తావులేకుండా రైతులకు అన్యాయం జరగకుండా పంట నమోదును చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

